# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 86 | వరంగల్ | శుక్రవారం, 12 డిసెంబర్ 2025 | పేజీలు : 03











## ఉన్నత విద్యావంతురాలు

# మీ ముందుకు..

## ఆశీర్వదించండి.. ఓటేయండి

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** జనగామ జిల్లాలో ప్రతిష్టాత్మక గ్రామమైన వల్మిడికి చారిత్రక నేపథ్యం ఉంది. అటు రాజకీయంగానూ ఈ గ్రామం ప్రత్యేక పేరుపొందింది. ఈసారి ఈ పల్లె నుంచి ఉన్నత విద్యావంతురాలు తాళ్ల సంధ్య బరిలో ఉన్నారు. ఆమె కుటుంబానికి సైతం రాజకీయ నేపథ్యం ఉంది. గతంలో మామ తాళ్ల సోమనారాయణ ఎంపిటిసి సభ్యుడిగా పనిచేశారు. ఇతర పదవులోనూ కొనసాగారు. ఈసారి తనను ఓటేసి ఆదరిస్తే ఐదేళ్లపాటు అభివృద్ధితో పాటు ప్రజలకు సేవ చేస్తానని ఆమె చెబుతున్నారు. అవకాశం ఇవ్వండి.. మీ గడప ముందుకు వాలిపోతానంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఆమె. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, గ్రామస్తులు పెద్ద మనసుతో ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలోనూ వినూత్నంగా దూసుకెళ్తున్నారు.









కలము గలము ఉన్న ఆడబిడ్డకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం







# గెలిపిస్తే.. కోతులను పట్టిస్తా

- సమస్యలు పరిష్కరిస్తాను.. అందుకే ఓట్లు అడుగుతున్నా
- ఆలోచించి ఓటెయ్యండి

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** మండలంలోని చెన్నూరులో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థి కారుపోతుల వేణు ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఓటర్లను నేరుగా కలిసి ఓటేయాలని.. రానున్న ఐదేళ్లలో ఏమేం చేస్తామో చెప్పి మరీ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఓటేస్తే రుణపడి ఉంటామని, సేవకుడిగా పని చేస్తామని తెలిపారు. మాది రాజకీయ కుటుంబం.. ఆదరిస్తే ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సమస్యల్లోనూ కష్ట సుఖాల్లోను పాలుపంచుకుంటానని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.










# నేను పాలకుడ్ని కాదు.. మీ సేవకుడిని..

- బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండి
- బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి విజయ నాగన్న గౌడ్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** బీఆర్ఎస్ బలపరిచిన పాలకుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిని కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తన పార్టీ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలుతోపాటు వేల మందితో కలిసి వాడవాడకు ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజల కోరిక మేరకు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీచేయడం జరుగుతుందన్నారు. తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని, అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతానన్నారు. మీరిచ్చే తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని, నేను ప్రజల పక్షాన ఉండి కొట్లాడుతానన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గుడివాడ చౌరాస్తా గులాబీమయంగా మారింది.




# భార్య సర్పంచ్.. భర్త ఉప సర్పంచ్



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** సర్పంచ్ ఎన్నికల్లో భార్యాభర్తలు ఇద్దరు సర్పంచ్, ఉప సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని లింగోజీ తండా గ్రామానికి చెందిన జాదవ్ మాయ 88 ఓట్ల మెజారిటీతో సర్పంచిగా గెలుపొందింది. అదే గ్రామ పంచాయతీలో అధిక ఓట్లతో వార్డు సభ్యునిగా జాదవ్ హరి నాయక్ ఎన్నికై ఉప సర్పంచిగా గెలుపొందారు.



## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ
# పరిశీలించిన వరంగల్ కలెక్టర్

**పాలకుర్తి వాణి, వరంగల్ :**

రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, సక్రమంగా ముగిసిన తీరు గురించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల సౌకర్యాలు, పోలింగ్ బృందాల విధుల నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించి సంబంధిత సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ తదితరులు ఉన్నారు.



# జనగామలో 87.33 శాతం ఓటింగ్

## జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్‌గఢ్, లింగాలగణపురం మండలంలో 87.33 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ నెల 14, 17వ తేదీల్లో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని కోరారు.







## వాళ్లు గెలిస్తే గ్రామాల్లో

# గందరగోళం



- మనం గెలిస్తే పల్లెల్లో ప్రగతి రథం
- ప్రచారంలో యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి
- ప్రతిచోట నారిమణులకు జేజేలు



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** పాలకుర్తి మండలంలోని నారాబోయినగూడెం, వావిలాల, హట్యా తండా, మల్లంపల్లి, దుబ్బతండా, టీఎస్‌కే తండా, మేకల తండాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిచోట ఎమ్మెల్యే తో పాటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డికి స్థానికులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ నినాదాలు ఆటపాటలతో పల్లెలు హోరెత్తాయి. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ అభ్యర్థులకు గెలిపిస్తే పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే అధోగతి పాలవడం ఖాయమన్నారు. బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

- గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, పెద్దమాడుర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరి గెలుపు కోసం ఇంటింటా బిఆర్ ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ వెళ్లి విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారం ముందు బ్రేక్ ఫాస్ట్ అందరితో కలిసి చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించినందున స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావు, ఇప్పటికీ వరకు రైతు బరోసా కానీ, రైతు రుణమాఫీ కానీ, యూరియా తిప్పలు వంటివి అనేక ఇబ్బందులు ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పెద్ద మాడుర్ గ్రామానికి కావాల్సిన వసతులు కల్పించే బాధ్యత అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద మాడుర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మల్లన్న ఆలయానికి వెండి వస్తువులు

**పాలకుర్తి వాణి, కొమురవెల్లి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి అమీన్‌పూర్‌కు తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి 500 గ్రాముల వెండి వస్తువులను బహూకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి టంకశాల వెంకటేష్‌కు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొమరవెల్లి మల్లన్న మా ఇంటి ఇలవేల్పు అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకులు చిన్న మల్లికార్జున్, మనోహర్, అర్చకులు శివప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341